## 100 డేస్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా కోడుమూరు ఏపీ మోడల్ స్కూల్ తనిఖీ



**కోడుమూరు ఫిబ్రవరి 10 డ్రీమ్ టైమ్స్:**
100 డేస్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్. సుధాకర్, సీఎంవో ధనరాజ్ కోడుమూరు ఏపీ మోడల్ స్కూల్‌ను సందర్శించారు. ఇప్పటివరకు నిర్వహించిన ఐదు స్లిప్ టెస్టుల్లో సి, డి గ్రేడ్‌లలో ఉన్న విద్యార్థులు, అలాగే ఎస్సెస్సీ ఫీజు చెల్లించి పాఠశాలకు హాజరుకాని విద్యార్థులపై అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించారు.
బాలురను డివిజన్ పరిధిలోని హాస్టళ్లకు, బాలికలను కేజీబీవీలలో 30 రోజుల రెసిడెన్షియల్ కోచింగ్‌కు పంపే అంశంపై తల్లిదండ్రులు, విద్యార్థులతో చర్చించారు. విద్యార్థుల అంగీకార పత్రాలపై వివరాలు తెలియజేశారు.అలాగే బాలికలను అదే క్యాంపస్‌లోని మోడల్ స్కూల్ హాస్టల్‌లో చేర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆశాజ్యోతి,
జివిఆర్ జెడ్పీహెచ్ఎస్ బాలుర ప్రధానోపాధ్యాయులు జె. రామచంద్రుడు, బాలికల పాఠశాల హెచ్ఎం ఇందిరాదేవి, సంపత్ కుమార్, మాధురి, పీఎస్‌హెచ్ఎంఎస్ తిమ్మన్నా, తిక్కన్న, నాగరాజారెడ్డి, మధుసూదన్, సుబ్బారాయుడు తదితరులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీ మఠం హుండీ ఆదాయం రూ 3.08 కోట్లు



**మంత్రాలయం, ఫిబ్రవరి 10 డ్రీమ్ టైమ్స్:**
శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం 21 రోజుల హుండీ ఆదాయం రూ 3.08 కోట్లు వచ్చిందని శ్రీ మఠం మేనేజర్ ఎస్. కే. శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం హుండీ లెక్కింపు ప్రక్రియ ముగిసింది. భక్తులు స్వామి వారి కి ముడుపులు కానుకల రూపంలో నగదు రూ 2,98,13,571 సమకూరిందని రూ 10,24,000 నాణెములు వీటితో పాటు 13 గ్రాముల బంగారం, 1018 గ్రాముల వెండి ని భక్తుల సమర్పించారని వచ్చిన నగదు ను శ్రీ మఠం పీఠాధిపతి శ్రీ సుభుధేంద్ర తీర్థ స్వామి వారి ఆధ్వర్యంలో మఠం అభివృద్ధి కి వినియోగిస్తామని శ్రీ మఠం మేనేజర్ ఎస్. కే. శ్రీనివాసరావు వివరించారు.

## ఆర్థిక ప్రవర్తనపై అవగాహన కల్పించడమే లక్ష్యం

-జాయింట్ కలెక్టర్ కార్తీక్
- ఆర్థిక అక్షరాస్యత వారోత్సవం పోస్టల్ ఆవిష్కరించిన జాయింట్ కలెక్టర్



**నంద్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 10 (డ్రీమ్ టైమ్స్):**
సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు బాధ్యతాయుత ఆర్థిక ప్రవర్తనపై అవగాహన కల్పించడమే ప్రధాన లక్ష్యమని జిల్లా జాయింట్ కలెక్టర్ కార్తీక్ పేర్కొన్నారు. ప్రజలు సరైన ఆర్థిక నిర్ణయాలు తీసుకోవడంలో ఆర్థిక అక్షరాస్యత కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. భారతీయ రిజర్వ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 9 నుంచి 13వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఆర్థిక అక్షరాస్యత వారోత్సవం పోస్టర్లను జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్, కలెక్టరేట్ ఏవో సుభాకర్, ఎల్డిఎం రవీంద్ర కుమార్, ఆర్సేటి డైరెక్టర్ అరుణ కుమారి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ సురక్షిత బ్యాంకింగ్ విధానాలు పాటించడం, డిజిటల్ లావాదేవీలను జాగ్రత్తగా నిర్వహించడం, పొదుపు అలవాట్లు పెంపొందించుకోవడం, ఆర్థిక మోసాల నుండి రక్షణ పొందడం వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన పెరగాల్సిన అవసరం ఉందని తెలిపారు. అలాగే ఈ వారోత్సవం ద్వారా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు బాధ్యతాయుత ఆర్థిక ప్రవర్తనపై అవగాహన కల్పించడం ప్రధాన లక్ష్యమని అధికారులు పేర్కొన్నారు. బ్యాంకింగ్ సేవలు, బీమా, పెన్షన్ పథకాలు, డిజిటల్ ఆర్థిక భద్రతపై వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

## ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

రైతు, కార్మిక సంఘాల పిలుపు



**చిట్వేల్, ఫిబ్రవరి 10 డ్రీమ్ టైమ్స్:**
కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 12న నిర్వహించనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీలు, గ్రామీణ పేదలు పెద్ద ఎత్తున పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం జిల్లా నాయకులు పందికాళ్ల మణి, వీఆర్‌ఏల సంఘం (సీఐటీయూ అనుబంధం) డివిజన్ కార్యదర్శి కొరముట్ల సుధాకర్ పిలుపునిచ్చారు.
మంగళవారం చిట్వేల్ తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో సమ్మెకు సంబంధించిన గోడపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను హరించే విధంగా తీసుకొచ్చిన నాలుగు కార్మిక చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనంగా నెలకు రూ.26 వేల రూపాయలు చెల్లించాలని, వీఆర్‌ఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను నిలిపివేయాలని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, కౌలు రైతులను గుర్తించి పంట రుణాలు అందించాలని డిమాండ్ చేశారు. అన్ని పంటలకు గిట్టుబాటు ధరను చట్టబద్ధం చేయాలని, పీఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్‌తో కూడిన సమగ్ర కార్మిక చట్టాన్ని రూపొందించాలని అన్నారు.
సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, జాతీయ ఉపాధి హామీ పథకానికి రక్షణ కల్పించి ఏడాదికి 200 పని దినాలు కల్పించడంతో పాటు రోజుకు రూ.600 కూలి చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధనకై ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.
ఈ కార్యక్రమంలో రైతులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.


## బంగారు ఉంగరం , బంగారు చైను స్వాధీనం, సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్.



**రైల్వే కోడూరు ఫిబ్రవరి 10 డ్రీమ్ టైమ్స్:**
రైల్వే కోడూరు పట్టణంలోని స్థానిక పోలీస్ కార్యాలయంలో మంగళవారం సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాఘవ రాజా పురం గ్రామము రాచపల్లికి చెందిన చమ్మర్తి అనసూయమ్మ మంగంపేట ఏపీఎండిసి నందు అటెండర్ గా పని చేస్తూ ఉండేది. ఆమె కుమారుడు హైదరాబాదులో సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తూ అక్కడే ఉన్నందున ఇక్కడ ఒంటరిగా ఉన్నది. రాఘవరాజపురం గ్రామానికి చెందిన పాలేటి చిన్నమ్మ మూడు సంవత్సరాలుగా నమ్మకముగా ఇంట్లో పని చేస్తూ ఉండేది. ప్రతిరోజు ఉదయం 9 గంటలకు వచ్చి అన్ని పనులు ఆమె చేసి ముగించుకుని ఇంటిలోని భోజనం కూడా తీసుకు సాయంత్రం ఇంటికి వెళుతూ ఉండేది ఈ క్రమంలో బ్యాగులో ఉన్న బంగారు చైను, ఉంగరం, సంచిలో పెట్టుకొని ఉండగా ఆమె తీసుకుని ఇంటికి వెళ్లింది. ఈ క్రమంలో బంగారు చైను ఉంగరం గుర్తుకు తెచ్చుకొని చూడగా అక్కడ కనిపించకపోవడంతో పనిమనిషిపై అనుమానంతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ తన కోణంలో దర్యాప్తు చేయగా చిన్నమ్మ తెచ్చిన సంచిని మనవడు మురళి దొంగలించి రైల్వే కోడూరులో కుదువ పెట్టుటకు ప్రయత్నించుచుండగా గర్ల్స్ హై స్కూల్ వద్ద పెద్ద మనుషుల సమీక్షంలో తన సిబ్బందితో అరెస్టు చేసి అతని వద్ద నుండి బంగారు చైను, ఉంగరం, స్వాధీనం చేసుకుని రిమాండ్ తరలించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై లక్ష్మి ప్రసాద్ రెడ్డి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

-ఏఐటీయూసీ-సీఐటీయూ-ప్రజా సంఘాల పిలుపు



**కోడుమూరు ఫిబ్రవరి 10 డ్రీమ్ టైమ్స్:**
కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్మిక, ఉద్యోగ, ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 12వ తేదీన నిర్వహించనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ, సీఐటీయూ, ప్రజా సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. నాలుగు లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కేంద్ర కార్మిక సంఘాలు దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చిన నేపథ్యంలో, కోడుమూరు పట్టణంలో స్టేట్ బ్యాంక్, బీఎస్ఎన్ఎల్ కార్యాలయం, పోస్ట్ ఆఫీస్, ఆంధ్ర బ్యాంక్, రాయలసీమ గ్రామీణ బ్యాంక్ తదితర ప్రాంతాల్లో సమ్మెకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి బి. రాజు, సీఐటీయూ మండల కార్యదర్శి వీరన్న, ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షుడు మధు మాట్లాడుతూ-నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తరువాత కార్పొరేట్ ఎజెండాను నిర్ధాక్షిణ్యంగా అమలు చేస్తున్నారని, 2025 నవంబర్ 21 నుంచి నాలుగు లేబర్ కోడ్స్ అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం పూనుకుందని విమర్శించారు. ఈ కోడ్స్ అమలైతే కార్మికుల ప్రాథమిక హక్కులకు తీవ్ర భంగం కలుగుతుందని అన్నారు.యూనియన్ల నమోదు, గుర్తింపు, సమిష్టి బేరసారాల హక్కు, సమ్మె హక్కు, ఆందోళన చేసే హక్కులు ప్రమాదంలో పడతాయని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే ఈ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12న అన్ని రంగాల కార్మికులు, ఉద్యోగులు, రైతులు, వ్యవసాయ కూలీలు, అసంఘటిత రంగ కార్మికులు, స్కీం వర్కర్లు, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులు పెద్ద ఎత్తున సమ్మెలో పాల్గొని ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు.దేశ సంపదను సృష్టిస్తూ సేవలందిస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు అప్పనంగా అప్పగించడం దేశద్రోహంతో సమానమని అన్నారు. అదాని, అంబానీ వంటి కార్పొరేట్ సంస్థలకు దేశ సంపదను కట్టబెట్టడం దొంగలకు తాళం చెవి ఇచ్చినట్లేనని వ్యాఖ్యానించారు. రాజ్యాంగం ఇచ్చిన సార్వభౌమాధికారాన్ని తుంగలో తొక్కుతూ కార్పొరేట్లకు, సామ్రాజ్యవాదులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తొత్తులుగా మారాయని విమర్శించారు.అసంఘటిత రంగ కార్మికులైన ఆటో, హమాలీ, స్ట్రీట్ వెండర్లు, వ్యవసాయ కూలీలు, వెల్డర్లు, చికెన్--మటన్ షాపు కార్మికులు, స్కూటర్ మెకానికులు, అలాగే అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన పథకం, స్కూల్ స్కావెంజర్లు, 104, 108 ఆరోగ్య మిత్రలు, ఆర్పీలు, యానిమేటర్లు, విద్యుత్ మీటర్ రీడర్లు, మున్సిపల్, మెడికల్, ఆర్టీసీ, విద్య, ప్రకృతి వ్యవసాయ శాఖ ఉద్యోగులు సహా అన్ని రంగాల కార్మికులు హక్కుల సాధన కోసం జరుగుతున్న ఈ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు చిన్న తదితరులు పాల్గొన్నారు.

## నాన్ గ్రాడ్యుయేట్ వెటర్నరియన్స్ క్యాలెండర్ ,డైరీ ఆవిష్కరణ



**బనగానపల్లె, ఫిబ్రవరి 10 డ్రీమ్ టైమ్స్:**
పట్టణంలోని పశు సంవర్ధక శాఖ కార్యాలయంలో పశు సంవర్ధక శాఖలో పారా వెటర్నరీ సభ్యుల సంఘం ఆంధ్ర ప్రదేశ్ నాన్ గ్రాడ్యుయేట్ వెటర్నరియన్స్ ఫెడరేషన్ డైరీ, క్యాలెండర్ ను బనగానపల్లె పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ మారుతి సకారామ్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారా వెటర్నరీ సిబ్బంది గ్రామీణ ప్రాంతాల్లో పాడి రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ పశు గణ రంగంలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బ్రహ్మానందరెడ్డి, బనగానపల్లె, అవుకు మండలాల పారా వెటర్నరీ సిబ్బంది పాల్గొన్నారు.

## లక్ష తమలపాకులతో అర్చన

**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 10 డ్రీమ్ టైమ్స్:**
ఆళ్లగడ్డ పట్టణం లోని శ్రీ అభయ ఆంజనేయస్వామి ఆలయంలో మాఘ మాసం చివరి మంగళవారం సందర్భంగా విశేషంగా లక్ష తమలపాకులతో అర్చన నిర్వహించారు. దేవస్థానం ప్రధాన అర్చకులు బాలసుబ్రమణ్యం శర్మ ఆధ్వర్యంలో మూల విరాట్ కు పంచామృతాభిషేకం, విశేష పూజలు నిర్వహించారు. ఆంజనేయస్వామి పటం తో ఆలయ ఆవరణ నందు అర్చన నిర్వహించారు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు



